₹30

అక్టోబర్ - 2019

# దక్కన్ ల్యాండ్

సామాజిక రాజకీయ మాసపత్రిక

DECCAN LAND, HYDERABAD

86





- యుద్ధగీతాలు సుద్దాల హన్మంతు పాటలు
- కాళేశ్వరం- కరెంటు ఖర్చుపై వాస్తవాలు
- బహుముఖ ప్రతిభాశాలి మామిడి హరికృష్ణ
- దీ సికా చిత్రాలు - నియోరియలిజం



ISSN 2581-3188

విషయసూచిక


# దక్కన్ ల్యాండ్

సామాజిక, రాజకీయ మాసపత్రిక

సంపుటి: 8 సంచిక: 2 పేజీలు: 68

అక్టోబర్ - 2019

సంపాదకులు
**మణికొండ వేదకుమార్**
9848044713
editordeccan@gmail.com

సహాయ సంపాదకులు
**బాగాష్ బిలి**

స్పెషల్ కరస్పాండెంట్
**కె. ప్రభాకర్**
8106721111

సర్క్యులేషన్
**హెచ్. మోహన్‌లాల్**

వాణిజ్య ప్రకటనలు
**నీరజ**
9030626288

ఫోటోగ్రాఫర్
**టి.స్వామి**
8374995555

కవర్‌పేజీ ఫోటో
**ఫవాద్ తమ్కనాత్**

చిత్రాలు
**కూరెళ్ల శ్రీనివాస్**

layout & composing @
CHARITHA IMPRESSIONS

printed @ DECCAN PRESS
అజామాబాద్, హైదరాబాద్-500 020.

కార్యాలయ చిరునామా

DECCAN LAND
"CHANDRAM" 3-6-712/2, St.No. 12,
Himayatnagar, Hyderabad - 500 029
TELANGANA
Mobile: 9030626288 Fax: 040-27635644
E-mail: desk.deccan@gmail.com
website : www.deccanland.com

**కృతజ్ఞతలు**
దక్కన్ ల్యాండ్ మాసపత్రిక సాహిత్యం విభాగంలో సలహాలు, సూచనలు అందించిన డా॥ ఎస్. రఘుకు మా కృతజ్ఞతలు.


# లోపలి పేజీల్లో...




తెలంగాణ తొలితరం కథకుడు గూడూరి సీతారాం ........ వత్తిపాక మోహన్ ........ 6
కృష్ణ గోదావరి జలాల అనుసంధానం(ఎడిటోరియల్) ........ ఎం. వేదకుమార్ ........ 7
కవి నిజామత్ జంగ్ బహద్దూర్ ........ సంగిశెట్టి శ్రీనివాస్ ........ 9
హైదరాబాద్ కీ 'షాన్' ........ వరవస్తు లోకేశ్వర్ ........ 13
ఆవరణ వ్యవస్థలు - మానవ వ్యవస్థలు ........ డా॥ ఆర్. సీతారామారావు ........ 15
సుద్దాల హనుమంతు పాటలు ........ అంబటి వేకువ ........ 17
'బహుముఖ ప్రతిభాశాలి మామిడి హరికృష్ణ' ........ డా॥ బాసని సురేష్ ........ 23
కెమెరామెన్‌గా రాణిస్తున్న వనం శరత్‌బాబు ........ దక్కన్ న్యూస్ ........ 29
ఎత్తిపోతల కరెంటు ఖర్చుపై విష ప్రచారాలు - వాస్తవాలు ........ శ్రీధర్‌రావు దేశపాండే ........ 31
కుంచెతో ప్రయోగాలు ఫవాద్ తమ్కనాత్ ........ అనిల్ ........ 39
మానవీయ విలువలకు దర్పణం దీసికా చిత్రాలు ........ హెచ్. రమేష్‌బాబు ........ 41
ఆదర్శ మాతృమూర్తి శ్రీమతి మణికొండ చంద్రమ్మ ........ జి.లక్ష్మణస్వామి ........ 43
మణికొండ చంద్రమ్మ పేరుతో స్పెషల్ పోస్టల్ కవర్ విడుదల ........ కట్టా ప్రభాకర్ ........ 44
సామాజిక సమర కవి సమ్మన్న ........ డా. నాళేశ్వరం శంకరం ........ 45
ప్రజలిచ్చే అవార్డులే ఎంతో గొప్పవి ........ డా॥ ఉదారి నారాయణ ........ 47
కోట్ల వెంకటేశ్వరరెడ్డికి కాళోజీ పురస్కారం ........ డా॥ భీంపల్లి శ్రీకాంత్ ........ 48
హైకూ జీవితం - కవిత్వం ........ జలజం సత్యనారాయణ ........ 49
బాల సాహిత్యం ........ కొడవటిగంటి కుటుంబరావు ........ 53
రేపు వికసించాల్సిన వెన్నెల-సి.వి.కృష్ణారావు ........ కోయ చంద్రమోహన్ ........ 55
గాడ్ డాగ్ ........ ప్రొఫెసర్ రామా చంద్రమౌళి ........ 57
బాల చెలిమి ముచ్చట్లు ........ రామకృష్ణ కాంపాటి ........ 59
'మొలక'లో భామశ్రీ కొత్వాల్ కవిత్వం ........ కోటం చంద్రశేఖర్ ........ 63


'దక్కన్ ల్యాండ్'లో అచ్చవుతున్న రచనలలో వ్యక్తమవుతున్న అభిప్రాయాలన్నింటితో సంపాదకులకు ఏకీభావం ఉండాల్సిన అవసరం లేదు. 'దక్కన్ ల్యాండ్'ను ప్రజాస్వామిక అభిప్రాయ వేదికగా, ప్రజాపక్ష రాజకీయార్థిక, సామాజిక సాహిత్య విశ్లేషణావేదికగా తీర్చిదిద్దాలన్నదే మా సంకల్పం. అందుకు అనుగుణంగానే అన్ని రకాల అభిప్రాయాలకు, భిన్నాభిప్రాయాలకూ స్థానం కల్పించాలన్నది మా ఉద్దేశం. వివిధ రంగాల్లో నిపుణుల రచనలను అందించడం ద్వారా ఆయా అంశాలపై, సమస్యలపై, పరిష్కార మార్గాలపై పాఠకుల్లో అవగాహన పెంపొందించడమే 'దక్కన్ ల్యాండ్' లక్ష్యం.

# ఆవరణ వ్యవస్థలు - మానవ వ్యవస్థలు - పరస్పర సంబంధాలు

"We need an earth - wisdom revolution, not an infromation revolution" పర్యావరణం గురించి మూడు దశాబ్దాలుగా అధ్యయనం చేసిన శాస్త్రవేత్త చెప్పిన మాట ఇది. సమాచార విప్లవం కాదు కావలసింది, భూవిజ్ఞాన విప్లవం అని అనటంలోనే శాస్త్రవేత్త సూచించదలచిన అర్థం, ప్రాధ్యానం ఏమిటో తెలుస్తుంది. పర్యావరణ పరంగా తలెత్తిన సమస్యలు, సంక్షోభాల గురించి ఐదారు దశాబ్దాలుగా వివిధ అను శాసనాలలో అధ్యయనాలు సమస్యను వివరించి, విశ్లేషించటమే కాకుండా పరిమితులకు లోబడి పరిష్కారాలను సూచిస్తున్నాయి. సూచిత పరిష్కారాల మీద వాద, వివాదాలు కూడా కొనసాగుతూనే ఉన్నాయి. అయితే శాస్త్ర సమాజం ఎప్పటికప్పుడు తన ఆందోళనను ప్రపంచం ముందు ప్రకటిస్తూనే ఉన్నది. శాస్త్రం ఆవిష్కరించిన వాటి గురించి అంతగా ఆందోళన చెందేవనిలేదని అభివృద్ధి వాదం, పర్యావరణ వ్యతిరేక వాదం ప్రతివాదనలు వినిపిస్తూనే ఉన్నవి. పర్యావరణం ఎదుర్కొంటున్న సమస్యలు సంక్షోభాలు అర్థం కావాలంటే పర్యావరణ, మానవ వ్యవస్థలు ఏవిధంగా పనిచేస్తాయి. వీటి పరస్పర సంబంధం ఏమిటో తెలుసు కోవలసి ఉంటుంది.



అయితే పర్యావరణం గురించి తెలుసుకునే ముందుగానే, మానవ వ్యవస్థకు పర్యావరణ వ్యవస్థలకు గల సంపర్కం గురించి కానీ తెలుసుకునే ముందు ఒక విషయాన్ని తప్పనిసరిగా జ్ఞాపకం తెచ్చుకోవాలి. మానవాళి ఎదుర్కొంటున్న పర్యావరణ సంక్షోభాలకు తేలికైన పరిష్కారాలు అంత సులభంగా దొరకవు అనేదే ఆ విషయం. "There are no easy or simple solutions to the environmental problems and challenges we face. We will never have a scientific certainityor agreement about what we should do because science provides us with probabilities, not certainities, and advances through continuous controversy" దీని సారాంశం ఏమంటే మానవులుగా మనం ఎదుర్కొంటున్న సమస్యల విషయంగా శాస్త్ర సమాజం నిశ్చల నిశ్చితత్వాలను గానీ, ఒప్పందాన్నీ, హామీనివ్వదు. శాస్త్రం, సంభావ్యతలను అందిస్తుంది. నిశ్చితాలను కాదు. ఈ సంభావ్యతల ద్వారా నిరంతర వివాదంతో శాస్త్రం పురోగమిస్తుంది. అందువల్లనే శాస్త్రం ఏం చేయాలి? ఎట్లా వర్తించాలి అనేది చెప్పినా, సూచించినా అంతిమంగా అది సమస్త మానవాళి ఆచరణ మీదనే పరిష్కారం ఆధారపడి ఉంటుంది. ఈ అవగాహన ఉండటం వలన శాస్త్రం ఆవిష్కరించే వాస్తవాల కంటే, సత్యాలకంటే ఆవిష్కృత అంశాల మీద మానవాళి వర్తించటం అనేది ప్రాతిపదికగా మారుతుందని భావించాలి.

**ఆవరణ వ్యవస్థలు (Eco Systems):**

పర్యావరణం అనగానే మన చుట్టూ ఉన్న పరిసరాలు అని అర్థమవుతుంది. ఇదొక వ్యవస్థ. ఈ వ్యవస్థలు వనరులను కల్పిస్తాయి. ఈ వ్యవస్థలో జాతులు లేదా సమూహాలు లేదా సమాజాలు, జనాభా లేదా సంతతి, జీవులతో కూడి ఉంటుంది. ఇవి మూడు విధాలుగా ఉంటాయి.

**ఒకటి : ఉత్పత్తి దారులు (Producers)**
**రెండు : వినియోగదారులు (Consumers)**
**మూడు : విచ్ఛిన్నకారులు (Decomposers)**

పర్యావరణ వ్యవస్థలు కొన్ని రకాల మార్పులకు గురవుతూ ఉంటాయి. ఈ మార్పులు జననం భ్యాగతి శీలత, పురోవృద్ధి, పరిణామాల ద్వారా సంభవిస్తుంటాయి. పర్యావరణ వ్యవస్థ ప్రాథమికంగా శక్తి ప్రవాహం మీద ఆధారపడి పనిచేస్తుంది. ఈ శక్తి ప్రవాహానికి మూలం సూర్యరశ్మి లేదా సూర్యకాంతి. ఆవరణ వ్యవస్థలోని వనరులు రెండు విధాలుగా అంటే పదార్థ వనరులు గాను, శక్తి వనరులు గాను ఉంటాయి. పదార్థవనరులు నిర్జీవ, జీవ వనరులుగా ఉండ వచ్చు. ఈ నిర్జీవ వనరులు పునరుత్పత్తి చెందలేని ఖనిజాలుగాను, పునరుత్పత్తి చెందగల గాలి, నీరు, నేలగాను ఉండవచ్చు. అదేవిధంగా జీవ వనరులు భౌమ వ్యవస్థలుగాను అనగా, ఎడారులు, పచ్చిక బయళ్ళు, అడవులుగాను మరియు జల వ్యవస్థలుగా అంటే సముద్రాలు, సరస్సులు, ప్రవాహాలు, చిత్తడి నేలలుగాను ఉంటాయి.

భౌమవ్యవస్థలో ఆహార ఉత్పత్తికి పంటలు, ఇతర జీవరాశిగాను చేపలుగానూ ఉంటాయి. పంటల వృద్ధి క్షయాలు వాతావరణ పరిస్థితులు క్రిమికీటకాలు నివారణ, నియంత్రణపై ఆధారపడి ఉంటాయి. అందువల్ల ఇది కూడా మరో విధంగా వాతావరణ మార్పులకు కారణమై జీవవైవిధ్యం తగ్గేందుకు దోహదకారికావచ్చు. ఇక శక్తి వనరులు శక్తిని అందిస్తాయి. పునరుత్పత్తి చెందగల సూర్యకాంతి, గాలి, జీవద్రవ్యం నీటి ప్రవాహంగా ఉంటే పునరుత్పత్తి